గోలకొండ పత్రిక

Estd. 1930 102031 సంపాదకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

సంపుటి 19 సంచిక 132 | హైదరాబాదు సోమవారం 23-5-1966 | 4 పేజీలు 7 పైసలు

కంచికచర్లలో 200 గుడిసెలు దగ్ధం

విజయవాడ, మే 22

కృష్ణా జిల్లాలోని కంచికచర్లలో నిన్న పెద్ద అగ్ని ప్రమాదము సంభవించి 200 గుడిసెలు, పాకలు గిడ్డంగులు దగ్ధమైపోయినట్లు తెలుస్తున్నది. ఎవరికీ ప్రాణాపాయం సంభవించలేదు. కంచికచర్ల నుండి 5 మైళ్ళ దూరంలో వున్న గోపరాజుపల్లిలోకూడా నిన్న అంటు కొని 50 ఇళ్ళు కాలిపోయాయి. విజయవాడ పరిసరాల్లో కూడా అగ్నిప్రమాదాలు సంభవించి కొన్ని ఇళ్ళు కాలిపోయాయి. విజయవాడ నగరంలో గత 10వ తేదీనుండి 118 పాలన్ హిట్ డిగ్రీలో ఎండలు మండిపోతున్నాయి.

కేంద్ర ఎన్నికల సంఘ సభ్యత్వానికి 12 నామినేషన్లు

బొంబాయి, మే 22

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీలో ఖాళీ చేయవలసిన ఐదు స్థానాలకూ, 12 మంది అభ్యర్థులు నామినేషనులు వేశారు. డా॥ రామమనోహర్ లోహియా, శ్రీయుతులు సంజీవరెడ్డి, సి. బి. గుప్తా, ఎస్. ఎస్. మిశ్రా, ఎస్. కె. పాటిల్, డి. పి. మిశ్రా, కె. హనుమంతయ్య, కె. డి. మాలవ్యా, ఎం. యం. పాడిక్, కుంభరాం ఆర్యా నామినేషనులు దాఖలుచేసిన వారిలో వున్నారు.

సత్వర కృషిసాగకపోతే సామ్యవాదమూలేదు, ప్రగతిలేదు

కీచులాటకిది అదిన కాదని ప్రధాని శ్రీమతి ఇందిర హెచ్చరిక

ఇండో-అమెరికన్ విద్యా ఫౌండేషన్

బలపరచుతూ ఎ. ఐ. సి. సి. సమావేళంలో ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ

బొంబాయి, మే 22

ఇండో-అమెరికన్ విద్యా ఫౌండేషన్ ఏర్పాటును అభ్యంతరపరుస్తూ శ్రీయుతి రేణుకారే నిన్న ఎ. ఐ. సి. సి. సమావేళములో ప్రతిపాదించిన తీర్మానంపై నేడు చర్చ జరిగింది.

వీరితో ప్రతినిధి శ్రీ చాగళ వాడ శివారావు తీర్మానాన్ని బలపరచారు. ప్రభుత్వము పొమ్ము ఖర్చు చేసే స్థితిలోనేగనుక ఆ మొత్తం పొమ్ముతో ఏర్పరచే ఫౌండేషన్‌ను అభ్యర్థించాలన్నారు. ఫౌండేషన్ నిర్వహకులు, ఉపకారవేతనాలకూ సమాన ప్రాతినిధ్యము ఉండాలనీ, రైతులూ, ప్రధాన నిర్వహణాధికారి కాంతీయులు మాత్రమే ఉండాలన్నారు.

ఫౌండేషన్ మనను కాపాడాస్థానికి తీసికెళ్లకుండేటట్లు వాదములో, తీర్మానాన్ని శ్రీమతి కారణాముఖర్జీ వ్యతిరేకించారు. ఫౌండేషన్ ఏర్పాటే సరతులు చూస్తే, మన మేధావులపై విదేశీయులు పెత్తనులని ఏర్పాటు కావడమే అన్నారు.

వీరితో సభ్యులు శ్రీయస్. యస్. మిశ్రా తీర్మానాన్ని తీవ్రముగా వ్యతిరేకించారు. ఫౌండేషన్ అమెరికా వారి గూఢచారి శాఖకు చక్కని కవచముగా ఉపయోగపడగలదని హెచ్చరించారు.

అమెరికా వ్యతిరేక భావముతో ఉమాటను చెప్పకము లేదనీ, అమెరికావారు మనకు చేస్తున్న సహాయము పూర్తిగా స్వార్థరహితమైనదనియమ్ము కున్నామని చెబుతూ, ఇట్టి సంబంధము అమెరికా గూఢచార శాఖవారు చిక్కగా ఉపయోగించుకొన వీలవుతుందని అమెరికావారే చెబుతున్న విషయాన్ని వీరు ఉటంకించారు.

విదేశాల ఆస్తులమీద అధికముగా ఆధారపడటాన్ని విరువ్యతిరేకించారు. ఫౌండేషన్ సరతులు తమకు అంగీకారయోగ్యము కావన్నారు. అది పూర్తిగా భారత పార్లమెంటుకు లోబడి ఉండాలని సూచించారు.

అమెరికా తో కాగ్రెసిలు లేకుండా ఫౌండేషన్ నిర్మాణము ఉండాలని శ్రీమతి కారణాముఖర్జీ సూచించారు. దీనిలో ఉండే అమెరికా ప్రతినిధులకు సంబంధించే అధికారము మాత్రమే ఉండాలన్నారు.

ఫౌండేషన్ జాతీయ శ్రేయస్సుకు వ్యతిరేకముగా పనిచేసే శక్తులకు అవకాశమిచ్చే ప్రమాదమున్నదని శ్రీ శీలభద్రయాజీ హెచ్చరించారు. అమాయకులైన ఆటవిక ప్రజలను విదేశీ మిషనరీలు మోసగిస్తున్న ఉదాహరణను వీరు ఎత్తి చూపారు.

అమెరికా ఫౌండేషన్ స్థాపనను బలపరచుతూ శ్రీ భగవత్ ఝా దీక్షిత్ వర్గములో ఉండే అమెరికా ప్రతినిధులకు సంబంధించే అధికారము మాత్రమే ఉండాలన్నారు.

భారత-అమెరికా విద్యా ఫౌండేషన్ ఏర్పాటువల్ల, భారత దేశానికి ఆర్థిక సౌకర్యము ఉందని శ్రీ టి-టి-కృష్ణమాచారి అన్నారు. అమెరికా పి. యల్ 48 నిధులను తన ఇచ్ఛ వచ్చినట్లుగా కాక భారత అవసరాల ప్రకారము ఖర్చు చేయటమే ఈసౌకర్యము అన్నారు. అందుచేత ఈతీర్మానాన్ని తాము బలపరచుతున్నామని శ్రీకృష్ణమాచారి చెప్పారు.

శ్రీమతి లక్ష్మమ్మ (మైసూరు) శ్రీయుతులు గౌమీ, జార్జి తీర్మానాన్ని బలపరచారు. అయితే దాని నిర్వహణాధికారము భారత ప్రభుత్వానికి ఉండాలన్నారు.

చర్చకు శ్రీ ఢేబర్ సమాధానము చెబుతూ, కొందరు ఫౌండేషను ఏర్పాటుపై చేసిన విమర్శ అసూర్యంపశ్యాన్నారు.

దీనిపై ఓటింగ్ తీసికొనవలసిన అవసరము లేక పోవటముతో, చర్చ ముగిసిన విషయ సభ్యవారు మరొక విషయాన్ని పరిశీలనకు తీసికొన్నారు.

+

కామన్వెల్తు నుండి రొడీషియా బహిష్కరణ

జూన్ సమావేళంలో కెనెత్ కౌండా ప్రతిపాదన

లుసాకా, మే 22

రొడీషియాలో మైనారిటీ ప్రభుత్వాన్ని వదలివేయకపోతే దాన్ని కామన్వెల్తునుండి బహిష్కరించాలని కాను ఈసారి కామన్వెల్తు వాయకుల సమావేళంలో ప్రతిపాదిస్తానని జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా నేడిక్కడ అన్నారు.

కామన్వెల్తు వాయకులసమావేళం జూన్-జూలైలో జరుగాల్సి ఉంది. దీన్ని వాయిదావేయడము తన ఇష్టం లేదని కూడా కౌండా అన్నారు.

ఇండో అమెరికన్ సంస్థ ఏర్పాటు పరిశీలనకు ప్రత్యేక ఉపసంఘం

--శ్రీకామరాజ్ ప్రకటన

బొంబాయి, మే 22

ఇండో - అమెరికన్ విద్యా సంస్థ ఏర్పాటును గురించి అఖిలభారత కాంగ్రెసు కమిటీ నేడు చర్చను ముగించింది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ మధ్యలో జోక్యం కల్పించుకొని ఇండో-అమెరికన్ ఫౌండేషన్ అనుసంధానాన్ని పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించవలోకున్నట్లు ప్రకటించారు. ఎ. ఐ. సి. సి. సమావేళములో నిన్న ప్రారంభించబడిన ఫౌండేషన్‌పై చర్చ నేటి ఉదయం కూడా మూడు గంటలసేపు కొనసాగింది. ఈ చర్చ సందర్భంగా సభ్యులు కాపించిన సూచనలు, ఇచ్చిన సలహాలు అన్నీ ఉపసంఘం దృష్టిలో ఉంచుకొని పరిశీలన జరుపగలదని కూడా శ్రీ కామరాజ్ అన్నారు. శ్రీమతి రేణుకారే, మరి 12 మంది సభ్యులు కలిసి తెచ్చిన ఈ అధికార తీర్మానం సభ్యుల అభిప్రాయాల వివరణకు ఉద్దేశించినదే కావడమువల్ల తీర్మానంపై నేడు ఓటింగ్ జరుగలేదు చర్చలో పాల్గొన్న సభ్యులలో పలువురు పరస్పర విరుద్ధ భావాలు వెల్లడించారు, మధ్యేమార్గములో ఆలోచించినవారు మున్నూరు క్లిష్ట పరిస్థితులు ఎదురుకాకుండా ముందుగానే తగిన యత్నములో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని సలహా ఇచ్చారు.

చర్చను నేడు శ్రీ డి. ఎన్ తివారి ప్రారంభించారు. ఫౌండేషన్ ఏర్పాటు వాయక బలపరుస్తూ తుదకు ఏర్పాటు మాత్రం పరిశీలనకు ఉండాలన్నారు శ్రీయుతులు పి. ఎన్ జాన్, ఆర్. ఎన్ పాండే, ఎ. ఆర్. లక్ష్మణ్, మోహన్‌లాల్ గౌతంలు కూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు. శ్రీమతి కారణేశ్వరిప్రసాద్, శ్రీ శీలభద్రయాజీ, శ్రీ పి. ఆర్. చక్రవర్తి కూడా ప్రభుత్వము అవసరత్వగా వ్యవహరించాలన్నారు ఈ ఫౌండేషన్ చివరకు మన యువకులను మేధను విదేశీ కాంగ్రెసుకు గురిచేసే యంత్రాంగంగా మారవచ్చునన్న సందేహాన్ని శ్రీయుత కారణముఖర్జీ వెలిబుచ్చగా శ్రీ భగవత్ ఝా ఆజాద్, శ్రీ ఎస్. ఎస్. మిశ్రాలు వీక్షణం వ్యక్తపరిచారు.

మాజీ కేంద్రార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఫౌండేషన్ ఏర్పాటువల్ల భారతదేశానికి జరుగుతా ప్రయోజనం ఉంటుందని నమ్మినా వచ్చారు. చర్చను ముగిస్తూ శ్రీయుతులు యస్. ఢేబర్ ఫౌండేషన్ ఏర్పాటును బలపరిచారు.

--

రిజర్వు హాజరీ గణ

ఎ. ఐ. సి. సి. సెషన్

బొంబాయి, మే 22

బొంబాయిలో జరుగుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఈసారి వచ్చినంత మంది ప్రతినిధులుమరెప్పుడూ రాలేదని తెలుస్తున్నది.

మాటికి 90 మంది పైగా ప్రతినిధులు ఇప్పుడు హాజరవుతున్నారు అంటే 618 మంది ఎ. ఐ. సి. సి సభ్యులలో 559 మంది వచ్చారు. 16 స్థానాలే ఖాళీగా ఉన్నాయి. 28వ తేదీన ఉదయం కేంద్ర ఎన్నికల కమిటీకి ఐదు స్థానాలు ఖరీదు కావడానికి ఎన్నికలు జరిగే సమయానికి మిగిలిన సభ్యులు కూడా హాజరవుతారనిభావించడుతున్నది

అన్ని రాష్ట్రాలకన్న విస్తృతమైన ఉత్తర ప్రదేశ్ యూనిటునుండి మొత్తం 89 మందికి 85 మంది-ఎ. ఐ. సి. సి సభ్యులు వచ్చారు, బొంబాయి మహా రాష్ట్రాలనుండి అయితే మాటికి మూడుపాళ్లు హాజరీఉంది. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 44 మందికి 41 మంది హాజరయ్యారు.

వంటి సహాయకా వాగ్దానాలే లభించినట్లామె చెప్పారు.

తిరుపతికి వెళ్ళుతూ శ్రీమతిలలితా శాస్త్రి నేడిక్కడ ఆగారు, ఆమెవెంట ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సత్యమతి శ్రీమతి రాఘవమ్మ కూడా ఉన్నారు

శాస్త్రి సేవానికేతన్ సంస్థకు ఉచితముగా సేవచేయదలుస్తున్నట్లు ప్రతిదినం తనకు కనీసం 40 మందిఅయినా వస్తూ ఉంటారని ఆమె అన్నారు. గ్రామీణ మహిళలకు అభ్యున్నతికి ఈసంస్థ ఉద్దేశించబడుతున్నది.

శ్రీమతి లలితాశాస్త్రి రేపు తిరుపతినుండి తిరిగి వచ్చి మంగళవారము ఢిల్లీవెళ్తారు.

పాక్ ప్రభుత్వానికి పత్రికలను కబళించే అధికారం

రావల్పిండి, మే 22

పాకిస్తాన్ రక్షణ నిబంధనల ప్రకారం పత్రికల పర్యవరణను నిలివివేసే అధికారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వము అమలు చేయగలదని గవర్నరు పాక్ ప్రభుత్వము ప్రకటించింది.

రక్షణ నిబంధనలకింద చర్యతీసుకోబడిన పత్రికలను నిలివివేయగల అధికారాన్ని ఈప్రత్యేక సవరణబిల్లు ప్రభుత్వానికి కట్టబెడుతున్నది.

ముఖ్యముగా ప్రతిపక్షపార్టీల పత్రికలను కబళివేయడానికి ఈఅధికారము ఉపకరించగలదు-

భూట్టోపాకిస్తాన్ అవామీ లీగ్ పత్రిక బెంగాల్ దైనిక్ ఇత్తెహాద్ అనే పత్రికను ఇటీవల ప్రభుత్వము నిలివివేసింది.

భూట్టో-పశ్చిమ పాకిస్తాన్‌లవ్యయం నిర్ణయాధికారాన్ని కోరుతున్న అవామీ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను ఇటీవల ప్రభుత్వముజైల్లో పెట్టింది.

....

వివాహం

హైదరాబాదు, మే 22

శ్రీ బాలాజీ పిక్చర్స్ (నిర్మాత హైదరాబాదు)కు చెందిన శ్రీ కుమార్ వివాహము నేడిక్కడ శ్రీ బాలరాజుగౌడ్ మేనకోడలు కుమారి వరలక్ష్మితో బొల్లారంలోని లోకుంటవద్ద వైభవముగా జరిగింది. వివాహానికి సినిమా డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్లు చాలా మంది విచ్చేస్తారు.

నిరాహారదీక్ష విరమించాలని మహారాష్ట్ర నాయకులకు ప్రధాని విజ్ఞప్తి

బొంబాయి, మే 22

నిరాహారదీక్ష జరుపుతున్నట్లు మహారాష్ట్ర పునర్విభజన సమితి సభ్యులను దీక్ష విరమించాల్సిందిగా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు.

శాసనసభలో ఈరోజు జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె తరం శ్రీమతి ఇందిరాగాంధి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్‌తో కలసి ఆయన బసకు వెళ్లారు. అక్కడనే శ్రీ వి. ఆర్. సుబ్బారావు, శ్రీ పి. ఎం. (సేనాపతి) బాపట్ మరి ఇరువురు నిరాహారదీక్ష పూనినవారు వెళ్లారు తరం ప్రాంతాల్ని మహారాష్ట్రలో కలపాలని కోరుతూ వీరు రెండుదినాలుగా నిరశనదీక్ష సాగిస్తున్నారు-

శ్రీమతి ఇందిర నిరాహారదీక్ష సహిస్తున్న వాయకులిద్దరితో పరిపరిపాలు మాట్లాడారు. శ్రీమతి ఇందిర విజ్ఞప్తి సమయమై తమతోటివారితో సమాలోచించగలమని వారన్నారు

--

శాస్త్రి సేవానికేతన్ సంస్థ

ప్రజాసహకారం, సేవాభిలాష బహుధాలభిస్తున్నట్లు శ్రీమతి లలితా శాస్త్రి

మద్రాసు, మే 22

లాల్ బహదూర్ శాస్త్రి సేవానికేతన్ సంస్థ ఏర్పాటునకు ఆంధ్రప్రదేశ్‌లో కొందరు భూమిని ఇవ్వడానికి సంసిద్ధతను తెలియజేసినట్లు నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీమతి లలితాశాస్త్రి అన్నారు విహార్, గాంధీ పార్క్, పంజాబులమంది కూడా ఇటు

త్వరలో నగరంలో ప్లాస్టిక్ సర్జరీ యూనిట్

హైదరాబాదు, మే 22

ప్లాస్టిక్ శస్త్రచికిత్స, ముఖాంగాల శస్త్రచికిత్సలకు సంబంధించిన యూనిట్ ఒకటి సమీప భవిష్యత్తులో హైదరాబాదులో ఏర్పాటవుతుందని తెలుస్తున్నది.

తీవ్రతాలు లోపించకుండా శరీరం అవిటితనానికి పీనూతం గురికాకుండా ఉండేందుకు ప్లాస్టిక్ సర్జరీ అనుసరించబడింది కలకత్తా బొంబాయి, పాట్నాలోని, ఢిల్లీ చండీగఢ్, మద్రాసు, మధుర పట్టణాల్లో ప్లాస్టిక్ సర్జరీ యూనిట్లు కొన్ని ప్రారంభమైనట్లు తెలుస్తున్నది కూడా.

వాగపూర్‌లో ప్లాస్టిక్ సర్జరీ విషయంలో పీయర్ వైద్య నిపుణులకు రెండేళ్ళ శిక్షణ పథకం అనుబంధపరచడానికి కేంద్రం పూనుకుంటున్నది. ఆంధ్రప్రదేశ్ నుండి ఇందుకై తొలి బట్టు 1968 లో పంపబడింది.

....

మిజో విధ్వంస కాండల వెనుక విదేశీయుల విషహృదయాలు

న్యూఢిల్లీ, మే 22

ఇటీవల మిజో దుండగులు జరిపిన విధ్వంసకాండల వెనుక విదేశీయుల విషహృదయాలున్నాయని, మిజోలు జరిపిన విధ్వంసక కాండల విధానం,

వైస్‌ఛాన్సలర్ల ఉద్యోగ విరమణ వయఃపరిమితి

65 సంవత్సరాలుండాలని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘ సూచన

కొత్తఢిల్లీ, మే 22

విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల ఉద్యోగ విరమణ వయఃపరిమితి 65 సంవత్సరాలుగా ఉండాలనీ, పెన్షన్ కమిటీ సూచించే కొన్ని పేర్లనుండి వీరిని ఎన్నుకోవాలనీ విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ సూచించింది.

విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని ప్రభుత్వమూ రాజకీయపార్టీలూ గౌరవించాలని కూడా గ్రాంట్స్ కమిషను అభిప్రాయపడింది.

తిప్పిక, అధునికరీతుల్లోజరిపిన హింసాత్మకాలు వెల్లడిస్తున్నాయని ఇందుకు కావలసినంత సాక్ష్యాధారం లభించిందని పోలీసాఖకు చెందిన అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

పరిహార్దు ప్రాంతాలలో దేశద్రోహ నిరోధనం సడలించక పోవటానికి ఇదొక కారణమని భావించబడుతున్నది.

(యు. పి. యస్.)

రోహిణి నౌకపై వి.ఐ.పి విందువిహారం

బొంబాయి, మే 22

బొంబాయి పోర్టు ట్రస్టు కాంగ్రెసు కమిటీ జాతీయపిక్నిక్‌లోద్దేశయుక్తంగా గతరాత్రి బొంబాయి హార్బరులో "రోహిణి" నౌకపై విఐపి. లకు విందు-నౌకా విహారం ఏర్పాటు చేసింది ఈవిందు విహారానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, రవాణా మంత్రి శ్రీ సంజీవ రెడ్డి, రైల్వేశాఖ మంత్రి శ్రీ పాటిల్, విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ మున్నగు వారితో మొత్తం 400 మంది అతిథులు హాజరయ్యారు.

ఈ విందు విహారం 3 నర గంటలు సాగింది. రోహిణి నౌక, హార్బర్ ప్రాంతం మనోహరంగా అలంకరించబడి విద్యుద్దీపితం కావించబడింది.

అక్కడంపట్లు, కృషిపట్లు ఐక్యతకై పిలుపు

బొంబాయి, మే 22

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ముందున్న ఒకేఒక అధికారతీర్మానం వ్యవసాయోత్పత్తులు అధికంగా పెంచడానికి అడుపులో ఉంచడానికి తీసుకోవలసిన చర్యలను గురించిన తీర్మానం మీద చర్చ నేడు ముగియలేదు, రేపటితో ఎ. ఐ. సి. సి. సమావేశాలు ముగియాల్సి ఉంది.

మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్ ఈఅధికారతీర్మానాన్ని ప్రతిపాదించారు.

చర్చ సందర్భంగా తోడ్పడం కలిగించుకొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 85 నిమిషాలు ప్రసంగించారు. కాంగ్రెసు సభ్యులోను, కొలువలతుండి కాంగ్రెసును విమర్శిస్తున్న వారిని ఆమె మందలించారు. ప్రమత్తాత్మక ఇబ్బందులన్నింటికీ నాయకులే కారణమని విమర్శించేవారిని ఆమె మందలించారు నేడుగా ఉత్పత్తి కార్యక్రమాలలో పాల్గొనవలసినవారు ఉత్పత్తి పథకాన్ని బలపరచవలసినంతగా ఆమె కాంగ్రెస్ వాదులను ఉద్బోధించారు. అధికోత్పత్తి సాధన పథకాలు అమలుపరుగల ఇబ్బందులన్నింటినీ తొలగించడానికి ప్రభుత్వము సర్వవిధాలా చర్యలు గైకొంటున్నదని ఆమె తెలిపారు. కమలో కాముఖిత్వాలు పెంచుకొని కీచులాడుకొనవలసిన సమయం ఇదికాదని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు వాదులను హెచ్చరించారు కూడా. పైపెచ్చు ఇప్పటి పరిస్థితిని దేశం బైటపడాలంటే అన్ని రంగాలనుండి లక్ష్యంపట్ల ఐక్యత, సమిష్టత కృషి అవసరమని కూడా ఆమె పేర్కొన్నారు-

ప్రధానమైన వ్యాపారాలు రంగములో జరుగవలసిన కృషి ఎటువంటిదో తీసుకోవలసిన చర్యలేమో ఎ. ఐ. సి. సి. ముందున్న తీర్మానంలో నిర్దేశించబడ్డాయి. లక్ష్యసాధనకు సత్వర చర్యలు గైకొనకుంటే దేశానికిసామ్యవాదమూలేదు, ప్రగతీలేదు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు-

ధరలు-ఉత్పత్తి విభాగాలకు సంబంధించిన ఈ తీర్మానాన్ని ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా, ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తయారు చేశారు.

శ్రీ వి. వి. నాయక్ ప్రతిపాదించిన ఈతీర్మానాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం బలపరిచారు. తీర్మానంలో ప్రతిపాదించబడిన ఖరీదుకాకర్యాలు, పంటల ధరా పథకాలను శ్రీ భక్తవత్సలం ప్రకటించారు. రైతుపండించిన పంటలకుతగు ధర లభించాలని శ్రీనాయక్ అన్నారు, దేశంలో ధరల్ని అదుపులో పెట్టడానికి దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో కొనుగోలు సహకార సంఘాలద్వారా సంపత్తి వ్యవస్థను సమాజపరం కావించాలన్నమాటనకూడ ఎల్లరిప్రశంసలకు పాత్రమైంది.

...

గాజులదిన్నె ప్రాజెక్టు

నాల్గవ పంచవర్షప్రణాళికలో నిర్వహించాలని కేంద్రానికి ఆంధ్ర ప్రతినిధుల విజ్ఞప్తి

కొత్తఢిల్లీ, మే 22

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం కరవుపాలవుతున్న పత్తి కొండలాలూకాలో పదివేలఎకరాలభూమిని పారుదలయగల గాజులదిన్నె ప్రాజెక్టుకు నాల్గవ ప్రణాళికలో ప్రాధాన్యమీయబడుతుంది-

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని కోయడ ఆంధ్రపండి చెల్లిన ప్రతినిధివర్గానికి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఈ వాగ్దానం చేశారు.

దేశప్రగతి, అభ్యున్నతికి కంకణధారణ

కాంగ్రెసు సంసిద్ధమై నిలిచినదని బొంబాయి బహిరంగసభలో శ్రీమతి ఇందిర ఉద్ఘాటన

బొంబాయి, మే 22

అర్థిక, పారిశ్రామికం, సామ్యవాద ప్రాతిపదిక లక్ష్యాలుగల ప్రగతి అభ్యున్నతిని దేశానికి సాధించడానికి కాంగ్రెసు కటిబద్ధమైందని నేడు బొంబాయిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించారు

గత 18 సంవత్సరాలుగా గొప్ప ప్రగతి సాధించబడినప్పటికీ ఇంకా జరుగవలసిన కృషి యెంతో ఉన్నదని ఆమె తెలిపారు దారిద్ర్యం, నిరుద్యోగం, గృహావసతి మున్నగు సమస్యలు అపారంగా ఈ దేశాన్ని పీడిస్తున్నాయనీ, ధైర్యంతో, నిబ్బరముగా ఉపసమస్యల్ని ఎదుర్కొనడానికి ప్రజలు సమైక్యంగా నిలువాలని శ్రీమతి ఇందిరాగాంధి పిలుపునిచ్చారు.

ఇటీవలగా దేశం అనుభవిస్తుండా పరకొత్త క్లిష్టతల్ని తీవ్ర సమస్యల్ని ఎదుర్కొనవలసిరావడం వలన దేశాభివృద్ధి ప్రణాళికా కార్యక్రమాలు అనుకున్నపరిధిలో కొంతవెనుకపాటు సంభవించినట్లు శ్రీమతి ఇందిర అంగీకరించారు దేశాభివృద్ధి పథకాలు ప్రస్తావించి ఆమె ఇందుకు కొంతఅనావృష్టి కారణమైనప్పటికీ గ్రామ ప్రాంతాల పట్ల తగు శ్రద్ధ చూపకపోవడం ముఖ్య కారణమని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు. మరో కారణం పలువురికి ఉపాధి కల్పించేందుకు కారీపరిశ్రమలు స్థాపించడానికి పూనుకోవడమేనని కూడా ఆమెఅన్నారు. పరిశ్రమలతో పాటు వ్యవసాయం అభివృద్ధి కావాలని ఆమె పేర్కొన్నారు.

పట్టణాలలో అభ్యర్థాపాపక శేషాలే ప్రదేశమూ ప్రగతి సాధించకపోవడం మొదలైన సమస్యలు ఎదురుకావడం మనుపట్ల ప్రత్యేకపట్టలేదు శ్రద్ధ సంతోషం ఏమైనాతుంటే దాన్ని తొలగించడం ముఖ్యమని కూడా ఆమె తెలిపారు.

విదేశాలు పాల్గొంటిన పాలకేశక్తి శాస్త్రీయ పద్ధతిలో అనగానూ దేశం తొలి మనదేశం కూడా వేగవంతంగా కృషిచేసి ఆర్థికస్వాతంత్ర్యాన్ని సాధించి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవాలని శ్రీమతి ఇందిరాగాంధి బహిరంగ సభలో ఉద్బోధించారు.

ఫౌండేషన్ స్థాపనకు విద్యార్థుల నిరసన

బొంబాయి మే 22

భారత-అమెరికా విద్యా ఫౌండేషన్ ఏర్పాటుకు నిరసన సూచకంగా 500 మంది విద్యార్థులు ప్రదర్శనం చేశారు-

అంగారం కంటోలు ఆర్డరు ఉపసంహరణను కోరుతూ కూడా మరొక ప్రదర్శనం జరిగింది

ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగుతున్న హాలువైపునకు పోవుటకు ప్రయత్నించిన ప్రదర్శకులను పోలీసులు అడ్డగించారు దూరంలో పోలీసులు అడ్డగించారు.

ఫౌండేషన్ స్థాపనకు నిరసనగా 24 గంటల ఉపవాస దీక్షపట్టిన పిదుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు

ఎన్నికల్లో గుర్తింపు నివాసుల సంఘానికి సీట్లు ప్రత్యేకించాలి

బొంబాయి, మే 22

ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిన ఆంధ్ర సంఘం వారు నేడు ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌కు ఒక మెమోరాండం సమర్పిస్తూ వచ్చే ఎన్నికల్లో ఈ సంఘానికై తొమ్మిది సీట్లు ప్రత్యేకించాలని కోరారు.

గుర్తింపు నివాసుల పరిస్థితిని జాగు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అయితే స్వల్పంద సత్వలు ప్రభుత్వం మధ్య సమన్వయం జరిగితే కృషి విజయవంతంగాగలదని వీరు వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఘాన్ని పాలిక సంస్థగా మంత్రిగా శ్రీమతి టి యస్. సదాశివమ్మ స్థాపించారు. రాష్ట్రంలో అన్నిచోట్ల శాఖలున్న ఈ సంఘానికి 10 లక్షలమందిసభ్యులున్నారు

దానాంగ్‌లో ఉపవాస రాజీ సంప్రదింపులు

దానాంగ్, మే 22

దానాంగ్ నగరంలో నివసిస్తున్న బౌద్ధులు, ప్రభుత్వానికి రాజీ చేరాలు సాగుతున్నట్లు తెలియవస్తున్నది-

ఇంతవరకూ ఉపవాసజాలబారూ సంప్రదింపులు ప్రారంభించలేదు- నేటి మధ్యాహ్నం సమావేశం జరుగవచ్చునని అంటున్నారు.

బౌద్ధం దేవాలయంమీదకు కొమ్మదిగా ప్రభుత్వ టాంకులు కదలిపోతున్నాయి- టాంకులమీద తిరుగుబాటుదార్లు కాల్పులు జరిపినా, ప్రభుత్వ సైనికులు సంయమనం తిరుగు కాల్పులు జరుపలేదు.

పోరాటంలో మరుగు 216 మంది ప్రజలు చనిపోయి ఉండవచ్చని తిరుగుబాటుదార్ల ప్రతినిధి చెప్పారు

తిప్పిక, అధునికరీతుల్లోజరిపిన హింసాత్మకాలు వెల్లడిస్తున్నాయని ఇందుకు కావలసినంత సాక్ష్యాధారం లభించిందని పోలీసాఖకు చెందిన అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

పరిహార్దు ప్రాంతాలలో దేశద్రోహ నిరోధనం సడలించక పోవటానికి ఇదొక కారణమని భావించబడుతున్నది.

(యు. పి. యస్.)

వివాహములకు కొత్త సరుకులు

N.N CLOTH MERCHANT

నిలకంఠం నర్సిములు

బట్టల దుకాణం

ESTD. 1914

సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

ఆర్తుపారిపోతభయంకరులు అగ్రహారం వీరాంజనేయ స్వామి లు

—శ్రీ బి. అచ్యుత రాజు

స్థానమాహాత్మ్యము: ఒక దశాబ్దము క్రితమువరకు "అగ్రహారమనునది అరణ్యప్రదేశము. కొన్ని శతాబ్దముల నుండి ఇది దీపమువెలుగని గ్రామముగా నున్నట్లు చెప్పుచుందురు. ఇప్పటికిని ఒక్క దేవస్థానమున దప్పితే ఇది నామమాత్రపు అగ్రహారమే. రోడ్డునకంచుకదూగుమున ఆంజనేయస్వామి చిత్రపటాలు సందులలో నుండి కనబడుచుండగా వచ్చిపోవు యాత్రికులు బస్సులో నుండియేనమస్కరించుచుండుటను వేనేళుగుదను కటు జనసంచారం లేక వగలు సైతము మగవారయి వా ఒక్కడు నిర్భయముగాస్వామి చెంతకు బోవుటకు వెరగొందునట్లు ఉన్న ఈ ప్రదేశమిప్పుడింత రమణీయముగా రూపొందుటకుగలకారణము కడువిచిత్రము.

కరీంనగరం జిల్లాలోగలవేములవాడ ధర్మపురి కాశీశ్వరమువంటి ప్రసిద్ధ దేవస్థానములలో జేరదగినది అగ్రహార ఆంజనేయస్వామి దేవస్థానము. ఈ దేవస్థానము నిరిసిల్లా తాలూకాలో దక్షిణకాశియని పేరొందిన వేములవాడకు, తాలూకా ముఖ్యపట్టణమగు సిరిసిల్లా మూడు మైళ్ళ దూరమున కరీంనగరం-హామారెడ్డి రోడ్డు పైన వున్నది. వేములవాడకు వచ్చుయాత్రికులందరకును నిది అవశ్య దర్శనీయ క్షేత్రమై తనరారుచున్నది. ఈ ప్రదేశము చుట్టును గుట్టలు, చెట్లు కలిగి ప్రకృతిశోభతో నొప్పుచు ప్రశాంత రమణీయ వాతావరణమున నుండి ఋష్యాశ్రమమును తలపింపజేయుచుండును.

పూర్వచరిత్ర:- ఈ దేవస్థానం మూడువందల యేండ్లకు క్రితము లక్ష్మీ నృసింహ క్షేత్ర అగ్రహారముగా నుండెనని అగ్రహారీకుడైన మూల పురుషుడు వారాయణయను తాతడని ఇక్కడి అర్చకులు చెప్పగా తెలియవచ్చినది. ఆ కాలమున వెలసిన వీరభక్తాంజనేయస్వామి తరువాతి కాలమున తురుష్కుల దండయాత్రలవల్ల ఇంచుక శిథిలమవగా రెండు వందల యేండ్ల క్రితము పూర్వపుఆంజనేయస్వామి ప్రక్కనే వీరాంజనేయస్వామిని ప్రతిష్ఠించిరట. అప్పుడు పూర్వాంజనేయస్వామి అర్చకునకు స్వప్నమునగన అది అగ్రహించగా వారిని తొలగించక రెండు విగ్రహములకును యథావిధిగా పూజాదికములనిర్వహించుచుండిరట. ఈ ప్రకారముగా ఇచ్చట జోడి ఆంజనేయస్వాములు వెలియుట విశేషము. పూర్వాంజనేయస్వామికి మూడువంద ఏబది (350) ఎకరాల క్షేత్రముండెనట.

పునఃప్రతిష్ఠకుగల కారణములు: కొన్ని దశాబ్దములుగా స్వామికి పూజాదికములులేక (విశేష ఉత్సవములందు మాత్రము అభిషేక పూజాదులను వేములవాడలో నున్న అగ్రహారీకుల శంకస్థులు జరిపించెడివారట) యున్న ఈ స్వామికి 1459 ప్రభవం 1వ వేదీ నుండి విధిగా అర్చకుని నియమించి పూజాదికములు అంగ, రంగ, వైభవములతో జరిపించుచున్నారు. ఇట్లుజరుగుటకాక విచిత్రమైన సంఘటనము ప్రతి వారిని ఉత్తేజపరచుచుండును.

ఒకనాడు కరీంనగర్ వాస్తవ్యులు ప్రముఖ వర్తకులు అగ్రవైశ్యకుల శ్రేష్ఠులు ఉదార భక్తిభావపూరితులు, ధనాఢ్యులునగు శ్రీయుతులు గౌరిశెట్టి రాజేశం, సిద్దుల రాజేశంగారలు సరుకులతో గూడుకొనిన లారీతోరోడ్డుమీదుగా పోవుచుండ ఇక్కడకు రాగానే హఠాత్తుగా లారీ చక్రం పగిలి పోయెనట. చక్రము విప్పిమార్చుకొనునంతసేపు విశ్రాంతి తీసికొనతలచి స్వామిచెంతగల చెట్టు నీడన కాంతసేపు విశ్రమించి స్వామికి ప్రదక్షిణ నమస్కారముల నొనరించి తమ ఈ వ్యాపారమునవచ్చు లాభమును స్వామి ప్రతిష్ఠకు వినియోగింతుమని ప్రతిజ్ఞగొనిరట. ఆర్తులపాలిట అభయంకరులు స్వామి దయవలన విశేష లాభముగా వెంటనే తమ ప్రతిజ్ఞను చెల్లించుకొనగా ఇప్పుడీ ప్రదేశము నిత్యకళ్యాణముపచ్చతోరణముగా విరాజిల్లుచున్నది.

దేవస్థానము - కార్యక్రమము: మొదటి నుండి ఈ దేవస్థానపు మేనేజరుగా శ్రీ రామస్వామి భక్తిశ్రద్ధలు గలిగి యాత్రికులకు అభిగమనము చూచారగొని వసతేయుచువారు. అర్చకులుగా శ్రీ కాకర్ల రామాచార్యులు నిత్యము శాస్త్రోక్తముగా పూజాదికములను నిర్వర్తించుచుందురు.

దేవస్థాన వివరములు: ఇప్పటి ప్రధాన దైవము భక్తవీరాంజనేయస్వాములు. వీరేగాక విష్ణుసంచాయతనము తులసీమాత, బృందావనము పట, అశ్వత్థాది వృక్షములుగలవు. యాత్రికుల నివాసమునకయియుమంచి వసతులుగలిగి (5)ఐదు పెద్ద ధర్మశాలలు (వందలాది జనులు నివసించుటకు యోగ్యమైనవి) ఒకటి రాధాస్వామి ధర్మశాల, నిండు కంగళములవంటి (4) నాలుగు చేద బావులు ఒకకోనేరు, కరెంటు దీపములు, విద్యుద్దీపములు, చక్కని పూదోట, ఫలవృక్షములుగలిగి మిక్కిలి సౌందర్యమునొందుచున్నది.

అర్చాదికములు: నిత్యము ఉదయం సాయంకాలములయందు ప్రార్థన, భజనలు, ధూపదీపనమువేద్యారాధనలు జరుగుచుండును. ప్రతి శనివారము సేవ మరియు నిత్యనారాయణ వ్రతములు విధిగా జరుగును. ఇంకేగాక భక్తులు తమ తమ మొక్కుల ప్రకారము సహస్ర నామార్చన, కుంకుమార్చన, తులసీపూజ, అభిషేకము, అన్నపూజ, రుద్రాభిషేకము, ఆకులపూజ సత్యనారాయణ వ్రతాదులు జరిపించుచుందురు.

ప్రతి సంవత్సరం శ్రీ రామనవరాత్రులు చైత్ర శుద్ధమునజరిపి పౌర్ణమివాడు హనుమజ్జయంతియు అశ్వయుజ శుద్ధమున దేవీ నవరాత్రులు కార్తీక పౌర్ణమినాడు కడపూజ పూజ మరు పాడ్యమి మొదలు పదవరకు కార్తీకోత్సవ లు జరుగుచు వైభవోపేతంగా జరుగుచుండును. వేలాదిభక్తులు పాల్గొందురు.

మహాపురుషుల సందర్శనము: ఈ దేవస్థానమునకు ఎడనెడ మహాపురుషులు యోగులు వచ్చుచు పోవుచు విచ్చేసి యున్నారు. వారిలో వెలంకొండ స్వాములవారు, శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారు, ఓజల స్వాములవారు వరవ్వలి అవధూత ఫకీర్ చంద్ మహారాజు నందూరాయి గారలు ముఖ్యులు వారు తమ దివ్య సందేశములనిచ్చుటయేగాక స్వామి మాహాత్మ్యమును స్థానవైశిష్ట్యమును మిక్కిలి కొనియాడియున్నారు.

గౌరవ్యులు అమాత్యవర్యులు శ్రీ వి. వి. నరసింహారావు బి.ఎ. గురుమూర్తి గారలును విచ్చేసి స్వామి తీర్థప్రసాదములను స్వీకరించి యున్నారు. ఇప్పటివరకు ఈ దేవస్థానమునకు లక్షలాది భక్తులు వచ్చి స్వామిని దర్శించుకొని తరించుటయేగాక వేలాది రోగులు, సంతానాకాంక్షీణులయిన స్త్రీలు సమస్త మానసిక, దైహిక గ్రహపీడా నివారణమునొంది కామ్యార్థసిద్ధి నొంది సుఖులయి యున్నారు. అట్టి మహాత్కార్యము నొనర్చిన శ్రీయుతులు గౌరిశెట్టి రాజేశం, సిద్దుల రాజేశం గారలకు ఆంజనేయస్వామి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధుల నొసంగి పుత్ర పౌత్రాభివృద్ధిగావించు గాత.

నెహ్రూబహుమతులు

సోవియట్ భూమిచే 1966 సంవత్సరం పోటీల నిర్వహణ

న్యూఢిల్లీ, మే 22

"మైత్రి సోవియట్-భారతస్నేహ సమితి నిర్వహించే 'సోవియట్ భూమి' నెహ్రూ బహుమానాల సంఘం పండిత జవహర్ లాల్ నెహ్రూ మరణానంతరము వెంటనే 1964లో స్థాపించబడింది. అది గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రపంచ భారతీయులకు, భారత సోవియట్ దేశముల మధ్య స్నేహానికి అతి విలువైన ఉత్తమ పారస్పరిక వ్రాతరచనలకు ఉత్తమ బాలల చిత్రాలకూ బహుమానాలనూ ఇస్తుంది. ఈ సంఘములో ప్రముఖ భారతీయ, సోవియట్ సాహిత్యవేత్తలు ఉన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ పోషకురాలు శ్రీ కె. వి. యస్ మీనన్ అధ్యక్షుడు, ఒ. వి. రెడ్డి ఉపాధ్యక్షుడు.

ఈసారి బహుమానాలు ఇవ్వబడుతాయి:

(అ) సోవియట్ - భారత మైత్రి పెంపొందడానికి శాంతి రక్షాయి కావటానికి దోహదకారులయ్యే ఉత్తమ సాహిత్య కృతులకూ, భారత ప్రజల వివిధ భాషలలోకి అనువదించబడిన రష్యన్ మహాకావ్యాల సోవియట్ రచయితల గ్రంథాల ఉత్తమానువాదాలకూ,

ఒక మొదటిబహుమతి రు. 15000 ఉచితముగా రెండు వారాల సోవియట్ దేశ యాత్ర ఒక రెండవ బహుమతి రు. 7500. ఉచితముగా రెండు వారముల సోవియట్ దేశ యాత్ర, ఒక మూడవబహుమతి రు. 5 వేలు ఒక్కొక్క దానికి వెయ్యి రూపాయల చొప్పున ఆదనపు బహుమానాలు; ఒక "అర్హతాపత్రం"

(ఆ) సోవియట్ - భారత మైత్రికి, సుస్థిరశాంతి సుస్థితికూ తోడ్పడే ఉత్తమమైన రచనలకు (వ్యాసపరమైనవి, ధారావాహిక వ్యాసాలు, ధారావాహికగా వెలువడిన కథా చిత్రాలు);

ఒక మొదటిబహుమతి రు. 5 వేలు, ఉచితంగా రెండు వారాల సోవియట్ దేశయాత్ర, ఒక రెండవ బహుమతి రు 2500, ఉచితంగా రెండు వారాల సోవియట్ దేశ యాత్ర ఒకమూడవ బహుమతి రు. 1500, ఒక్కొక్క దానికి రు. 500 చొప్పున బహుమతులు, అర్హతాపత్రం.

(ఇ) రాయబడిన సంచికలు ఒక దాని పై వ్రాయబడిన ఒకటి అంశంపై 'సోవియట్ భూమి' తన బాల పాఠకుల (10 నుండి 14 సంవత్సరాల వయస్సుగల వారి) నిర్వహించే పోటీలో గెలిచిన వారికి:

నల్లసముద్రం దగ్గర క్రిమియా తీరాన గల 'ఆర్టెక్' బాల సంఘ శిబిరంలో ఒకనెల విశ్రాంతిని పొందడానికి ఉచితముగా ఐదు టికెట్లు.

పోటీ నిబంధనలు

బహుమానాలను యే రచయితల కృతులకు ఇవ్వవచ్చునో సూచించే అధికారం ప్రజా సంస్థలకు, పరిచయకర్తల యాజమాన్యానికూ, భారతీయ వార్తా పత్రికల పత్రికల సంపాదక వర్గాలకు ఇవ్వబడుతున్నది బహుమానార్థుల పేరుగా వచ్చిన పేరు మీదుగా నిర్ణయించే అధికారం కూడా ఈ సంఘం అంగీకరించవచ్చును బహుమానార్థులను ఈసంఘమే చేస్తుంది

ఈపోటీ అఖిల భారత ప్రాతిపదికపైన జరుగుతుంది. లిఖిత గ్రంథాలు పోటీకి స్వీకరించబడవు పుస్తక రూపములో వెలువడిన కృతులు మాత్రమే పోటీలో గీకరించబడుతాయి. పత్రికా రచనల విషయంలో ప్రచురణ అయిన వ్యాసాలు, కథలు దీర్ఘ కథల సంకలనాలు, పుస్తకరూపంలో ప్రచురించబడిన అయిన వ్యాసాలు, కథలు పత్రికలలో అగీకరించబడుతాయి. పోటీకి సంబంధించిన విల్లల చిత్రాలకు వారికి నచ్చించిన వాక్యాలాధారితులు పాఠ్యాధారముండాలి. రచనల ప్రతులను, చిత్రాలను తిప్పి పంపే బాధ్యతను సంఘం వహించదు. ప్రతి పోటీదారుడు రచనల ప్రతులు బాగా గిట్టి పంపవలసి ఉంటుంది. ఒకటి సంఘంకొరకు మూడు ప్రాంతీయ నలహా సంఘాలకొరకూ పంపాలి.

యువకులు తిరిగి స్వాతంత్ర్యోద్యమ ఉత్సాహాన్ని పుంజుకోవాలి

బొంబాయి యువజన సభలో శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరల పిలుపు

బొంబాయి, మే 22

ప్రాంతీయ సంకుచితత్వాన్ని అధిగమించి భారతదేశ రాజకీయ ఆర్థిక పురోభివృద్ధికి యువకులు పాటు పడాలని నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

ఇక్కడ నేటి ఉదయము ఉత్తర బొంబాయిలో జరిగిన యువజన సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ కేరళం రాజకీయ స్వాతంత్ర్యములో పృథివిది ప్రయోజనము లేకపోయారు కేరళలోని అక్షరాస్యత ప్రజలకు తిండి, ఉపాధి, ఉద్యోగాలు సమకూర్చితే తప్ప ఆ స్వాతంత్ర్యానికి అర్థం ఉండదని ఆయన అన్నారు.

సాంఘిక న్యాయ ఉద్యమానికి పూర్వరంగం యువకులు సమధికోత్సాహముతో తమ పాత్రను నిర్వహించాలని, కాని తరువాత క్రమంగా దేశం ప్రగతిని సాధిస్తున్నాయి. యువకులు ప్రగతిపథంలో యథార్థాన్ని గ్రహించి నిగ్రహముగా మెలగాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

కాశీపూర్‌లో ప్రశాంత పరిస్థితి

కలకత్తా, మే 22

కలకత్తాలోని కాశీపూర్ తుపాకి కర్మాగారంవద్ద నిన్న వందల అమ్మకం కార్మికులకు-కార్మికులకు మధ్య జరిగిన కొట్లాట ఫలితంగా పోలీసు కాల్పులు జరిగిన తరువాత నేటి ఉదయం పరిస్థితి ప్రశాంతంగా వుంది

నిన్న సాయంత్రం 6 గంటల నుండి కర్ఫ్యూ విధించబడిన తర్వాత మళ్ళీ ఆవాంఛనీయ సంఘటనలు ఏవీ జరగలేదు

కేంద్ర కాంగ్రెసు నాయకులకు బోధనా శిక్షణ

బొంబాయి, మే 22

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తోసహా, 400 మంది ఎఐసిసి సమావేశ ప్రతినిధులు నిన్న బోటు షికారు చేశారు

ఈ షికారును ఆహ్వాన సంఘము, జాతీయ మిల్కింగ్‌లోర్డ్ సంస్థ ఏర్పాటు చేశాయి

చైనా, పాకిస్తాన్‌లతో రాజీ

భారత ప్రభుత్వానికి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సూచన

బొంబాయి, మే 22

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అతీంద్ర కమ్యూనిస్టు వ్యతిరేకి అయిన శ్రీ మిగాల్‌కర్ అధ్యక్షులుగాను, మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ డాంగే కార్యదర్శిగాను ఎన్నికయినారు

అఖిలభారత కమ్యూనిస్టులకు కార్యవర్గములో మూడింట ఒక్కవంతు స్థానాలిచ్చారు

ఇంతవరకూ ఉపాధ్యక్షులుగా ఉన్న అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. రామమూర్తి ఈ సారి ఎన్నికలలో లేరు

భారత-చైనాల మధ్య రాజీ కుదుర్చుటకు తగిన వాతావరణం కల్పించే రీతిని కార్మికవర్గం ఆందోళన చేయాలని మహాసభ తీర్మానించింది.

కార్మికుల వివాదాన్ని భారత-పాకిస్తాన్ దేశాలకు అంగీకారయోగ్యంగా పునర్దేశ్యం పరిష్కరించుకోవాలని మరొక తీర్మానం చేశారు

పొరుగుదేశాలయిన చైనా-పాకిస్తాన్‌లతో వయిరుధ్యం కొనసాగటమంటే అంగ్లో- అమెరికన్‌లు లాభిస్తున్నారు కనుక పరిష్కారం సత్వరం జరగాలని తీర్మానించారు

ప్రధానమంత్రి సంగం

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి హిందీలో ఆకర్షక ఉపన్యాసిస్తూ దేశప్రాంతం, కాలాలైనప్పటికి కృషి చేయవలసిన అవసరం లేదని చప్పి పోవడం, భావం కాదు ప్రస్తుతం కూడా యువకులు వివిధ రంగాలలో ముందడుగేసి అదే ఉత్సాహంతో కృషి చేయాలని అభిలషించారు.

ఈ పాటికి కూడా దేశంలో కోట్లాది ప్రజలు ఉద్యోగం-తిండి-బట్ట లేక జీవితము గడుపుతున్నారు. వారి సంక్షేమానికయి యువకులందరు జాతి-మత రంగు, ప్రాంతీయ భేదాలు, పాయాలు లేనిండా ఐక్యంగా కృషి సాగించాలని శ్రీ కామరాజ్ అన్నారు

స్వార్థం కోసం యువకుల మనస్సులను కలుషితంచేసి దేశ అనైక్యతకు పాల్పడుతున్న స్వార్థపరులకు యువకులు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

పాకిస్తాన్-చైనాల దాడిని మరి యువకులు ఏక ఖండలంతో ఎదుర్కొగలరని శ్రీ కామరాజ్ విశ్వాసం వెలిబుచ్చారు

శ్రీ కామరాజ్ 7 నిమిషాలపాటు తమిళంలో ఉపన్యసించారు కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు హిందీలో అనువదించారు.

శ్రీమతి ఇందిరా గాంధి కూడా 7 నిమిషాలపాటే ప్రసంగించారు

ప్రజల సంక్షేమానికయి ప్రభుత్వం అన్ని చేయదలచుకొన్నదని కాని కావలసినంత అభివృద్ధి జరగలేదని వారు విచారం వ్యక్తంచేశారు

ఇంతవరకు దేశంలో ప్రముఖుల జాయంత్యంలభించింది ఇప్పుడు యువజనుల చేతుల్లోకి ఆ నాయకత్వం వస్తున్నది

చైనా-పాక్ దురాక్రమణ దళాలు మన దేశాన్ని కబళించాలని చూసినా మనం ధయిర్యంతో ఎదుర్కొనాం. దురదృష్టవశాత్తు దేశంలో వర్షాభావం బాధించి దుర్భిక్షతనెదుర్కొంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ లోపాలను అదనుగా తీసుకొని అల్లరులు సృష్టించాలని అవాంఛనీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. యువకులు ప్రగతిపథంలో యథార్థాన్ని గ్రహించి నిగ్రహముగా మెలగాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

న్యూయార్క్‌లో ప్రాచీన భారత కళా ఖండాల ప్రదర్శనం

న్యూయార్క్, మే 22

న్యూయార్కు ఫిలార్మోనిక్ సంఘము వారు వారు గుసంవత్సరాలుగా దేశదేశాల సంగీత కళా ఖండాల ప్రదర్శనాలు యేర్పాటు చేస్తున్నారు- ఈయేడు సంగీత కచేరీలతో పాటు ప్రాచీన భారతీయ శిల్ప, లోహ కళా ఖండాలను కూడా ప్రదర్శిస్తారు

ఉత్సవాలను "ఎవోలాలు" (ప్రొమెనేడ్స్) అంటున్నారు- అయిదువారాల పాటు జరుపుతారు- ఈయేడు మే 25 నుంచి జూన్ 25 వరకు జరుగుతాయి. ఇండియా వగయిరా పలుదేశాల సంగీత, కళాప్రదర్శనలు వుంటాయి.

"భారతదేశ శిల్పకళాఖండాల ప్రదర్శన"లోని వస్తువును విలియమ్ హెచ్ పూల్స్ కంపెనీవారు ఆరువుగా ఇచ్చారు- ఈ సందర్భ భారతీయ కళాఖండాలు కొని అమ్ముతుంటుంది.

ఈ భారతీయ ప్రదర్శనలో తంజావూరు, మయిసూరు, యిసాల మధ్య, ఉత్తర భారత ప్రాంతాలనుంచి నేకరించిన కళా ఖండాలు వుంటాయని శ్రీ పూల్స్ మంగళవారమునాడు న్యూయార్క్‌లో చెప్పారు. "ఇవి 7-13 శతాబ్దాల మధ్యకాలమునాటివి. చోళరాజుల నాటి శివుని కాంస్య ప్రతిమ వీటిలో చాల అద్భుతముగా ఉన్నది. మొత్తము ఎనిమిది అసాధారణ శిల్పలోహ కళా ఖండాలున్నాయి" అని చెప్పారాయన.

జూనులో గోవిందరావు పేటలో కిసాను కాంగ్రెసు మహాసభలు

ములుగు, మే 22

ఇటీవల గోవిందరావు పేటలో కిసాన్ కాంగ్రెసు ఆహ్వాన సంఘ సమావేశము జరిగింది చాలామంది సభ్యులు విచ్చేసినారు తాలూకా అన్ని గ్రామ సమస్యలను ముఖ్యముగా పంటల అభివృద్ధికిగాను పలయ నీటివనరుల రిపేరింగు రసాయనిక ఎరువుల సప్లయి, డాంబలు రోడ్లు జాగుచేయించుట- పరతి సౌకర్యములు మొదలగు జాబాపు 40సమస్యల గురించిచర్చించుకొన్నారు. తేజూన్ 9 10 తేదీలలో కిసాన్ కాంగ్రెసు ములుగుతాలూకా మహాసభలు జరపుటకు తీర్మానించుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి నీటివనరుల మంత్రి సహకార శాఖామంత్రి మొదలగువారిని పార్లమెంటు మెంబరు అల్. సురేంద్రరెడ్డి ఇంకా అనేక ఇతర జిల్లావాయకులను ఆహ్వానించినారు. వారుతప్పక విచ్చేయగలరు వేలసంఖ్యలో రైతు సోదరులు పాల్గొని తమ సమస్యల చర్చించుకొని తగిన తీర్మానములు చేయించి అధిక ఆహారోత్పత్తికి తోడ్పడాలని కన్వీనర్ శ్రీ శాసాని వారాయణగారు తెలుపుచున్నారు.

రేడియోలో వ్యాపార ప్రకటనలు

చాందా కమిటీ సూచనలు పరిశీలనలో ఉన్నట్లు

శ్రీ రాజబహదూర్

బొంబాయి, మే 22

చాందా కమిటీసిఫార్సులను అనుసరించి, ముఖ్యమయిన నిర్ణయాలు చేస్తామని రేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ రాజా బహదూర్ అన్నారు వాణిజ్య ప్రకటనలు రేడియోలో ప్రసారము చేసే విషయములో ఆలోచించబడుతుందన్నారు.

అఖిలభారత రేడియో వ్యాపారస్థుల సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ రాజబహదూర్ ప్రస్తుతం ఇంత కన్నా అధికంగా కామే మీ తెప్పలేమని అన్నారు-

రేడియోలు, ట్రాన్సిస్టర్లు, రేడియో సెట్ల తయారీలో భారత దేశం స్వయం సమృద్ధిని పొందించాలన్నారు.

కొద్దినెలలలోనే వంద కిలోవాట్ల మీడియం వ్రేవేవ్‌లు ప్రసారంకాగలవనీ, రామన్న రెండుసంవత్సరాలలో అట్టివి ఆరు వర్షరచ దలచామనీ మంత్రి చెప్పారు.

లేఖావళి

సైఖాదాద్ ప్రాంతంలో షాబాద్ రాళ్లు పరచాలి

అయ్యా!

నగరములోని సైఖాదాద్ ప్రాంతములో షాబాద్ రాళ్ళుతేలి ప్రజలకు ఇబ్బంది కల్గుతున్నది. ముఖ్యముగా ఈ ప్రాంతంలోని హరిజన బస్తీలో పరిస్థితి మరీ అధ్వాన్నముగాఉన్నది. ఈ బస్తీలో సందులు పున్నవి. ఈ సందులు బురదమయం కావడమేకాక నడవడానికి చాలాకష్టంగావుంటున్నది. పైగా ఈ గల్లీలు వల్లుగాలు వుండడముచేత ఏ మాత్రం వర్షంవచ్చా వీళ్లు నిలుస్తున్నాయి. ఈఇబ్బందులనుచూచి నగర కార్పొరేషన్ వారు ఈసందులో షాబాద్ రాళ్ళు మరి కొంతమేరకు ఇక్కడకు చేర్చారు. కాని ఎందుచేత మళ్ళీ వాటిని మరల ఇక్కడనుంచి వేరొక చోటికి తరలించారు. వర్షం పడినప్పుడల్లా ఈసందులలో నీళ్ళు నిలచిపోవుటవలన ఇండ్లకు, గోడలకు ప్రమాదము వర్షడుతున్నది.

ఇక వచ్చే రెండు మాసాల్లో వర్షకాలమని ప్రభుత్వాధికారులు గుర్తుంచుకోవాలి.

ఈవిషయంలో నగర కార్పొరేషన్ ప్రభుత్వము తగు శ్రద్ధతీసుకొనివర్షాలు ప్రారంభంకాకముందేఇక్కడషాబాద్ రాళ్ళు పరిపించి ప్రజలకు సౌకర్యము కల్పించగలరని కోరుచున్నాను.

ఇట్లు
అందేపాక నరహరి
సైదాబాదు-తికి.

సినిమా

వేలకొలది హృదయాలు ఒక్కటిగా స్పందిస్తున్నాయి
చిన్న చిన్న వాగులు సాగర గర్భంలోకి ప్రవహిస్తున్నాయి.

విచిన్న జాతులతో కూడిన నేటి మన సంఘం కూడా యిలాగే ఉంది. ఈ మన సంఘం స్వాతంత్ర్యాన్ని గలిగి ఉండి శాంతి సౌజన్యాలతో జీవిస్తోంది. ఈ సంఘముకోసం పాటుబడి పోరాడుటం, నిలబెట్టడం అవసరం. జ్ఞాపకముంచుకోండి. ఈ సంఘానికి మీరెంత ప్రధానమో మీ పొరుగువారు కూడా అంత ప్రధానమే.

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

మరొక కొత్త వరి వంగడం "శాటరన్"

తెగుళ్ళకు లొంగక హెచ్చు పంటనిచ్చే మేలురకం విత్తనం

శాటర్‌లో (లూజియానా), మే 22

లూజియానా స్టేట్ యూనివర్సిటీ (అమెరికా)వారు ఒక కొత్త రకం వరి వంగడాన్ని సృష్టించారు దీనికి "శాటరన్" అని పేరుపెట్టారు ఇది తెగుళ్ళకు లొంగక హెచ్చు పంటనిస్తుంది.

ఈ "శాటరన్" విత్తనంవల్ల లూజియానా రాష్ట్రంలో వరిపంట మూడికి 16 పాళ్ళు పెరుగుతుంది. అంటే ఆ రాష్ట్రంలో 1,00,000 టన్నులదాకా ధాన్యం అదనంగా లభిస్తుంది. అని ఈ యూనివర్సిటీ పరిశోధకులు ఈ నెల మొదట్లో చెప్పిందించారు.

ప్రపంచ జనాభా పెరుగుదలవల్ల అమెరికా దక్షిణాది రాష్ట్రాల (లూజియానా, టెక్సస్) వ్యవసాయంమీద ఉండగల ప్రభావాన్ని గురించి పరిశీలించడానికి వ్యవసాయ ఆర్థిక నిపుణులు ఈ యూనివర్సిటీ (శాటన్‌లో) లో సమావేశం జరిపారు ఈ సమావేశానంతరం ఈ కొత్త వరివిత్తనం గురించి చెప్పిందించారు.

లూజియానా స్టేట్ యూనివర్సిటి వ్యవసాయ కళాశాల అధ్యాపకవర్గం అధ్యక్షులు డాక్టర్ కె వార్మన్ ఎఫర్సన్ వంట పండించే విస్తీర్ణం తక్కువగా ఉన్న ప్రదేశంలో ఈ "శాటరన్" విత్తనం చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

"జనాభా పెరిగిన కొలది వంట పండే విస్తీర్ణం పెరుగదు. కనుక భవిష్యత్తులో ప్రతిఎకరంలో ఎక్కువపంట పండించటమే ఆహార సమస్యా పరిష్కారానికి మార్గం" అన్నారాయన.

ఈ ఆకురాలు కాలంలో పోర్టు ఫ్రాంకేషన్ విరాళంతో ప్రయోగ శాలలో పరిశీలనలు జరుపనున్న భారతీయ వ్యవసాయం పట్ల శ్రద్ధగలవారు ఈ శాటరన్ వరివంగడం గురించి జాగ్రత్తగా పరిశీలించగలరని తాము ఆశిస్తున్నామన్నారాయన. పోర్టు ధర్మ సంస్థ ఇచ్చే 8,45,000 డాలర్ల విరాళం ఇండియా ఆహారశాస్త్ర వారికి లూజియానా యూనివర్సిటి విద్యార్థులు సహకారం గా పనిచేయటానికి కూడా అవకాశం కల్గిస్తుంది.

ఇండియాలో తలపెట్టిన కొత్త పద్ధతులు పద్ధతులను అనుసరించటంవల్ల ఇదివరకు వరిగా చేయనందున పొరలోయి పట్టం అవుతున్న 50 లక్షల టన్నుల బియ్యం ఇప్పుడు పొదుపుకాగల అవకాశం ఉన్నదని లూజియానా బియ్యపులు శాసిస్తున్నారు ఇంత మొత్తం ఆహారం భారత జనాభాకు తోడ్పడుతుగా పరిపోతుందని వారి అంచనా.

వడ్లమంచి బియ్యం తీయటంలో మంచి పద్ధతులు, ఈ కొత్త శాటరన్ వరి విత్తనం ఇండియాలో ఆహారం కొరకు తీర్చటానికి తోడ్పడగలవని ఈ నిపుణులు అంటున్నారు.

ఆయా దేశాలలో భూసార, వాతావరణ పరిస్థితులు వగైరా భిన్నముగా ఉంటాయి గనుక ఈ వరి వంగడం (శాటరన్) వెంటనే అన్ని దేశాలలో ఉపయోగించటం జరుగకపోవచ్చునని, డాక్టర్ ఎఫర్సన్ అన్నారు.

"ప్రపంచజనాభాలో సగానికిపైగా బియ్యం వాడతారు ఆసియా దేశాలలో ప్రజలు సూరించిట 70,80మంది బియ్యం వాడతారు", కనుక మేలురకం వరి విత్తనం చాల ముఖ్యం, అన్నారాయన.

అధునిక సాంకేతిక శాస్త్రంద్వారా ఈ శాటరన్ విత్తనంలో తెగుళ్ళకు లొంగక హెచ్చు పంటనివ్వగలలక్షణాలను సృష్టించారు, ఆసియాదేశాలలో ఈ విత్తనం ద్వారా మాటికి అయిదు పాళ్లు వంట అధికంగా పండించవచ్చు నన్నారు డాక్టర్ ఎఫర్సన్.

జపానులో వరిపంట, మెక్సికోలో గోధుమపంట మధ్య ఆ మెరికాలో కొన్నివంట హెచ్చుగా పండిస్తున్న దానికంటె రైతులకు కావలసిన సాధన సామగ్రి అందజేసి, తగిన పోత్సాహం కల్పిస్తే అందరు అనుకొనే దానికంటే వారు హెచ్చుగా వంటలు పండించగలరని" తేలుతున్నది అన్నారు.

